


# కరపత్రం

SINCE 2014

శనివారం అక్టోబరు 04 2025 సంపుటి :2 సంచిక :1 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు :4

## సోదరభావాన్ని పెంపొందించే వేడుక 'అలయ్ బలయ్': రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము



%దిల్లీ: సోదరభావాన్ని పెంపొందించే వేడుక 'అలయ్ బలయ్' అని రాష్ట్రపతి ద్రౌపదీముర్ము అన్నారు. హైదరాబాద్‌లో నేడు ఈ పండుగ ఎంతో ఉత్సాహంగా నిర్వహించనున్నారని తెలిసి సంతోషించానని పేర్కొన్నారు. హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఏటా అలయ్ బలయ్ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో తెలంగాణ ప్రజలకు అభినందనలు తెలుపుతూ రాష్ట్రపతి సందేశమిచ్చారు. "తెలంగాణ ఆచారాలను పునరుజ్జీవింపజేయడానికి బండారు దత్తాత్రేయ అలయ్ బలయ్ పండుగను ప్రారంభించారు. ఇది సోదరభావాన్ని పెంపొందించే వార్షిక సాంస్కృతిక ఉత్సవం.

2లో

## భారత్ అన్నింటినీ బలంగా ఎదుర్కొంటుంది: నిర్మలాసీతారామన్




- ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నిర్మాణాత్మక మార్పును చూస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.
- హఠాత్తుగా వచ్చిపడే షాక్‌లను స్వీకరిస్తున్న భారత సామర్థ్యం బలంగా ఉందన్నారు.
- శుక్రవారం దిల్లీలో కౌటిల్య ఎకనామిక్ కాన్‌క్లేవ్ 2025లో ఆమె పాల్గొన్నారు.

2లో

## బైక్‌ల కంటే కార్లకు బరువు ఎందుకు..?

### రాహుల్ వివరణపై భాజపా వ్యంగ్యాస్త్రాలు



కొలంబియా పర్యటనలో ఉన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వేసిన ఓ ప్రశ్నపై భాజపా వ్యంగ్యాస్త్రాలు విసిరింది. కారు బరువు 3000 కేజీలు ఉంటే.. బైక్ బరువు 100 కేజీలే ఎందుకు ఉంటుందని విద్యార్థులతో మాట్లాడుతూ రాహుల్ వివరణ ఇచ్చారు.

2లో

# అందరం కలిసి ఉండాలనేదే 'అలయ్ బలయ్' ఉద్దేశం: వెంకయ్యనాయుడు

**వేషభాషలు వేరయినా అందరం భారతీయులమనే భావనతో కలిసి ముందుకెళ్తున్నామని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు.**



హైదరాబాద్: వేషభాషలు వేరయినా అందరం భారతీయులమనే భావనతో కలిసి ముందుకెళ్తున్నామని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించిన 'అలయ్ బలయ్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖులను దత్తాత్రేయ సత్కరించారు. అనంతరం ప్రముఖులు మాట్లాడారు. తొలుత వెంకయ్యనాయుడు మాట్లాడుతూ అందరం కలిసి ఉండాలనేది అలయ్ బలయ్ ఉద్దేశమన్నారు. 20 ఏళ్లుగా బండారు దత్తాత్రేయ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని కొనియాడారు. కొందరు కులం, మతం, వర్ణం, వర్గం, జాతి పేరుతో ప్రజల్ని చీల్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మన దేశంలో అలాంటి ఆశలు పెట్టుకున్నవారు నిరాశ చెందక తప్పదని చెప్పారు. పేజి 2లో ▶

# మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి భౌతికకాయానికి సీఎం రేవంత్‌రెడ్డి నివాళి

### నివాళులర్పించిన వారిలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రైతు కమిషన్ ఛైర్మన్ కోదండ రెడ్డి తదితరులు ఉన్నారు.

- మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి భౌతికకాయానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించారు.
- రెండు రోజుల కిందట హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ దామోదర్‌రెడ్డి మృతిచెందారు.
- జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో భౌతికకాయాన్ని సందర్శనార్థం ఉంచారు.
- నివాళులు అర్పించి, ఆయన కుటుంబ సభ్యులను సీఎం పరామర్శించారు.



హైదరాబాద్: మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి భౌతికకాయానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించారు. రెండ్రోజుల కిందట హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ దామోదర్‌రెడ్డి మృతిచెందారు. సందర్శనార్థం ఇవాళ జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో భౌతికకాయాన్ని ఉంచారు. దామోదర్‌రెడ్డి భౌతికకాయానికి నివాళులు అర్పించి, ఆయన కుటుంబ సభ్యులను సీఎం పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రైతు కమిషన్ ఛైర్మన్ కోదండ రెడ్డి తదితరులు ఉన్నారు. దామోదర్ రెడ్డి, తాను ఒకేసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికై అసెంబ్లీలో అడుగుపెట్టామని, ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారని కోదండరెడ్డి కొనియాడారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్నాయని... కోలుకుని తిరిగి పార్టీలో ఉంటారని తాము భావించామన్నారు. ఆయన మృతి ఉమ్మడి నల్గొండ జిల్లాకే కాదు తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటని పేర్కొన్నారు.

## ఆటో డ్రైవర్ ఘరానా మోసం.. వృద్ధుడి ఫోన్ కాజేసి..

### బ్యాంకు ఖాతా ఖాళీ




2లో

## ప్రపంచపటం నుంచి తుడిచేస్తాం జాగ్రత్త.. పాక్‌కు ఆర్మీ చీఫ్ వార్నింగ్



2 లో

## అమెరికన్లు ఉండగా విదేశీయులా? TCSకు యూఎస్ సెనేటర్ల నుంచి ప్రశ్నలు




2లో

## సొంత పెదనాన్న లైంగిక వేధింపులు.. బాలిక ఆత్మహత్య



పెదనాన్న నుంచి అత్యాచార వేధింపులు భరించలేక ఓ బాలిక ఆత్మహత్యకు పాల్పడింది.

2 లో

## హైదరాబాద్‌లోని రక్షణశాఖ భూములు రాష్ట్రానికి ఇవ్వండి.. రాజ్‌నాథ్‌ను కోరిన మంత్రి పొన్నం




హైదరాబాద్: నగరంలోని రక్షణశాఖ భూములను రాష్ట్ర ప్రయోజనాల కోసం ఉపయోగించేందుకు అనుమతివ్వాలని హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్.. కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కోరారు. జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని హైదరాబాద్‌లో రాజ్‌నాథ్‌సింగ్‌కు మంత్రి పొన్నం అందజేశారు.

2 లో

## జీటో కనెక్ట్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్

- హైదరాబాద్: హెచ్ఐసీసీలో జీటో కనెక్ట్ ఎగ్జిబిషన్‌ను కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు.

2లో



# 'ఐబొమ్మ' హెచ్చరికలు ఎవరికి?

సినిమా పైరసీ వెబ్‌సైట్ ఐబొమ్మ తెలంగాణ పోలీసులకు హెచ్చరికలు జారీ చేసి, గోప్యమైన ఫోన్ నంబర్లను లీక్ చేస్తామంటూ బెదిరించిందన్న వార్తలను తెలంగాణ ప్రభుత్వం ఖండించింది. దీనిపై వచ్చిన ప్రచారం అవాస్తవమని తెలంగాణ ప్రభుత్వ ఫ్యాక్ట్‌చెక్ విభాగం స్పష్టం చేసింది. ఈ మేరకు శుక్రవారం మధ్యాహ్నం 'ఎక్స్'లో ఓ పోస్టు పెట్టింది.

"పలు మీడియా కథనాలు, సోషల్ మీడియాలో ప్రసారమైన పోస్టుల ప్రకారం.. సినిమా పైరసీ సైట్ iBomma తెలంగాణ పోలీసులకు హెచ్చరికలు చేసి, గోప్యమైన ఫోన్ నంబర్లను లీక్ చేస్తామని బెదిరించినట్లు పేర్కొన్నాయి. ఇలా ప్రసారం అవుతున్న స్క్రీన్‌షాట్‌లు 2023 నాటివి. అవి పోలీసులను ఉద్దేశించినవి కాదు.. పేజి 2లో ▶






## గగనతల రక్షణ వ్యవస్థ 'సుదర్శన చక్ర'ను తయారుచేస్తున్నాం: ఐఏఎఫ్ చీఫ్

దిల్లీ: ఆపరేషన్ సిందూర్ సమయంలో ఐఏఎఫ్ సత్తా ఎలాంటిదో ప్రపంచం చూసిందని వాయుసేన అధిపతి ఏపీ సింగ్ తెలిపారు. భవిష్యత్తు సవాళ్లను అధిగమించేందుకు రక్షణరంగంలో స్వావలంభన కోసం 'సుదర్శన చక్ర' ను తయారుచేస్తున్నట్లు తెలిపారు. ఈ కవచంతో కీలకమైన వ్యవస్థలకు రక్షణ కల్పిస్తామని, దేశాన్ని శత్రు దుర్భేధ్యంగా తయారు చేస్తామని పేర్కొన్నారు. దీనికోసం ఇప్పటికే త్రివిధ దళాలు పనిని ప్రారంభించాయన్నారు. 2035 నాటికల్లా ఈ కొత్త భద్రతా వ్యవస్థ పనిచేయడం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ప్రధాని సూచించారన్నారు. పేజి 2లో ▶

# వేయి స్తంభాల ఆలయంలో దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

- కలశ ఉద్వాసన, ఆయుధ, శమీ పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ
- ప్రాచీన కోనేరులో అమ్మవారి శ్రీచక్ర స్నానార్చన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ





**కరపత్రం ప్రతినిధి చీఫ్ బ్యూరో, అక్టోబర్ 3**
విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య హనుమకొండలోని చారిత్రాత్మక వేయి స్తంభాల ఆలయంలో దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు..ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన కలశ ఉద్వాసన, ఆయుధ పూజ, శమీ పూజ కార్యక్రమాలలో ఎంపీ పాల్గొని అమ్మవారి దీవెనలు అందుకున్నారు. భక్తులతో కలిసి సంప్రదాయ రీతిలో పూజలు నిర్వహించిన ఎంపీ ప్రజలతో క్షేమం, అభివృద్ధి కోరుతూ ప్రార్థనలు చేశారు. అనంతరం ఆలయంలోని ప్రాచీన కోనేరు వద్ద నిర్వహించిన శ్రీచక్ర స్నానార్చన కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. విజయదశమి పండుగ అనేది చెడుపై మంచి విజయాన్ని సూచించే పండుగ అన్నారు. ప్రజలందరికీ ఐశ్వర్యం, ఆరోగ్యం కలగాలని దుర్గామాతను కోరుకున్నాను అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన నల్లబెల్లి గ్రామస్తులు



**కరపత్రం ప్రతినిధి బ్యూరో, అక్టోబర్ 3**
దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని, మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్ రెడ్డికి గురువారం నర్సంపేట రూరల్ మండల ఎన్నికల కమిటీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిశీలకులు నామాల సత్యనారాయణ,మండల ఎన్నికల కన్వీనర్ కోమల్ల గోపాల్ రెడ్డి,మండల కమిటీ సభ్యులు ఈర్ల నరసింహరములు,కొడారీ రవి, మోటురీ రవి, బండారి రమేష్,భూక్యా వీరన్న తదితులున్నారు.

# మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిలకు నివాళులర్పించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్యమ ఎమ్మెల్యే కడియం శ్రీహరి








**కరపత్రం ప్రతినిధి అక్టోబర్ 3**
జాతిపిత మహాత్మా గాంధీ, భారతదేశ మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంత్యుత్సవాల సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య శాసన సభ్యులు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్. నాగరాజుతో కలిసి మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముందుగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలతో కలిసి గాంధీ, శాస్త్రి జయంతిని గుర్తుచేసుకుని నివాళులు అర్పించిన అనంతరం పబ్లిక్ గార్డెన్స్‌లోని గాంధీజీ విగ్రహం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ దేశానికి స్వాతంత్ర్యాన్ని అందించడమే కాకుండా అహింస, సత్యం అనే మార్గాన్ని చూపించారు. బాపూజీ ఆదర్శాలు దేశ ప్రజలకు ఎప్పుడూ స్ఫూర్తిని ఇస్తాయని పేర్కొన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి దేశానికి అంకితభావంతో పనిచేసిన సాదాసీదా కానీ మహనీయ నాయకుడు. 'జై జవాన్ జై కిసాన్' అనే నినాదంతో ఆయన దేశానికి రైతు, సైనికుల ప్రాధాన్యతను గుర్తుచేశారు. ఇలాంటి మహనీయులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని ఎంపీ డా.కడియం కావ్య పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య



**కరపత్రం ప్రతినిధి అక్టోబర్ 3**
విజయదశమి పర్వదినం పురస్కరించుకొని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పర్వదినం మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలలో విశిష్ట స్థానం కలిగి ఉందని చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకంగా మారాలని పేర్కొన్నారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. దసరా రోజు శుభసూచకంగా పాలపిట్టను దర్శించడం, శమీ వృక్షానికి పూజ చేయడం, జమ్మి ఆకును బంగారంలా భావించి పెద్దలకు సమర్పించి వారి ఆశీర్వాదం తీసుకోవడం వంటి సంప్రదాయాలను గుర్తు చేశారు. దసరా పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో ఒక ప్రత్యేక స్థానం ఉందని, అలాయ్ బలాయ్ వంటి సంప్రదాయాల ద్వారా పరస్పర ప్రేమాభిమానాలు పంచుకోవడం ద్వారా ప్రజల మధ్య సామాజిక సామరస్యం మరింత బలపడుతుందన్నారు. అన్ని రంగాల్లో నియోజకవర్గ అభివృద్ధికి దుర్గామాత కరుణాకటాక్షాలు ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఎంపి ఆకాంక్షించారు.

# చెడుపై మంచి సాధించిన విజయ సూచికే దసరా పండుగ..







- చిన్న వడ్డపల్లి చెరువు సమీపంలో ఏర్పాటు చేసిన దసరా ఉత్సవాలలో భాగంగా భారీ రావణాసురుని ప్రతిమను దహనం
- రావణ దహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కే.ఆర్ ఎమ్మెల్యే నాగరాజు

**కరపత్రం ప్రతినిధి అక్టోబర్ 3**
చెడుపై మంచిని సాధించిన విజయ సూచికమే విజయదశమి పర్వదినం అని, ఈ విజయదశమి ప్రతి కుటుంబానికి వెలుగులు అందించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. గురువారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ వడ్డేపల్లి చెరువు సమీపంలో తొలిసారి ఏర్పాటు చేసిన రావణ వధ కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దసరా ఉత్సవాలలో భాగంగా భారీ రావణాసురుని ప్రతిమను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, క్రాకర్స్ షో ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. చెడుపై మంచి సాధించిన విజయానికి సాంకేతంగా జరుపుకునే పండుగ దసరా పండుగ అని, భారతదేశ సంస్కృతిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని తెలిపారు. ఏనుమాముల పరిధిలోని చిన్న వడ్డపల్లి చెరువు సమీపంలో తొలిసారి ఇంత పెద్ద ఎత్తున రావణాసుర వధ కార్యక్రమం నిర్వహించిన నిర్వకులను ఎమ్మెల్యే నాగరాజు నిర్వాహకులను ఉత్సవ కమిటీ సభ్యులను అభినందించి సత్కరించారు. దసరా పండుగ చెడుపై మేలుజయానికి ప్రతీక. రావణ వధ ఉత్సవం మన సమాజంలో సత్యం, ధర్మం ఎల్లప్పుడూ నిలుస్తాయనే సందేశాన్ని అందిస్తుంది. యువతలో మంచి విలువలు, సాంప్రదాయాల పట్ల గౌరవభావం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తం. సాంస్కృతిక విలువలు, భక్తి, ఐకమత్యం కలగలిపే ఉత్సవాలను ప్రతి సంవత్సరం మరింత వైభవంగా నిర్వహించాలి. ప్రజలందరూ సుఖశాంతులతో, ఆనందంగా ఉండాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా ప్రతినిధులు, నాయకులు, నిర్వాహకులు, యువకులు, ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన టీ-పీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్



**కరపత్రం ప్రతినిధి /వరంగల్ అక్టోబర్ 03**
వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 27 వ డివిజన్ స్టేషన్ రోడ్ లోని గాంధీ జయంతి సందర్భంగా.., టీ-పీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ గురువారం మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని, స్థానిక కూడలి వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ భారత స్వతంత్రం కోసం కృషిచేసిన మహనీయుడు అని కొనియాడారు భారతదేశం మొత్తం ఒక్కతాటిపై తీసుకుపోయి దేశ స్వతంత్ర సంగ్రామం కోసం పోరాడిన గొప్ప మేధావి అని అన్నారు. గొప్ప వ్యక్తులను కలుపుకొని పోరాడిన మహనీయుని త్యాగాలను మరిచిపోవద్దని పిలుపునిచ్చారు గాంధీజీ ఆశయాలను ప్రతి కాంగ్రెస్ నాయకుడు కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకుపోవాలని పిలుపునిచ్చారు ఇంకా ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సందెల లాజర్, మంద శ్రీనివాస్, జంగం ప్రభాకర్,పోలేపాక విశాల్ బాబు,ఠాగూర్ బజరంగ్ సింగ్ రాజు, రామకృష్ణ,చంటి తదితరులు పాల్గొన్నారు.



# కోరుట్లలో శ్రీ సాయిబాబా పుణ్యతిథి మహోత్సవం

**కొండబత్తిని అమర్ నాథ్, కోరుట్ల ప్రతినిధి**
కోరుట్ల పట్టణంలో శ్రీ సాయిబాబా 107వ పుణ్యతిథి మహోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొన్నారు. ఆయన సాయిబాబాకు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సాయిబాబా ఆశీర్వాదం తీసుకున్నారు, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమం కూడా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయిరామ దేవాలయ చైర్మన్, డైరెక్టర్లు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, ఫస్ట్ అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.



# ఈ ప్రాంతాల్లో ఆలస్యంగా బతుకమ్మ

**– దొరసాని మొక్కుల కొరకు దేవత ఎదురు చూడాల్సిందే**

**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**
తెలంగాణలో సద్దుల బతుకమ్మను సాధారణంగా దసరా పండుగకు ముందు జరుపుకుంటారు. అయితే, జగిత్యాల జిల్లా మెట్పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల్లో మాత్రం దసరా తర్వాత సద్దుల బతుకమ్మను నిర్వహిస్తారు. దీనికి చారిత్రక కారణం ఉంది. ఒకప్పుడు ఈ మండలాలు బండలింగాపూర్ సంస్థానం పరిధిలో ఉండేవి. ఆ సంస్థాన రాజు కుమార్తె వేరే సంస్థానంలో అత్తవారింట ఉండటం వల్ల, అక్కడ దసరాకు ముందు రోజు బతుకమ్మ, ఇక్కడ దసరా తర్వాత జరుపుకోవడం ఆనవాయితీగా మారింది.

# జూబ్లీ నగర్ గ్రామంలో.. ఘనంగా దసరా వేడుకలు



**కరపత్రం ప్రతినిధి ంగొండ, అక్టోబర్ 3**
భూపాల్ పల్లి జిల్లా రేగొండ మండలం లోని జూబ్లీ నగర్ గ్రామంలో దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం విజయదశమి పర్వదినం పురస్కరించుకుని, గ్రామ పెద్దలు, నాయకులు పార్టీలకతీతంగా దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా.., అనుము కొమురయ్య ఇంటి నుండి కత్తికి ప్రత్యేక పూజలు నిర్వహించి డప్పు చప్పుల మధ్య తీసుకువచ్చి సొరకాయ కట్ చేసి, దసరా వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ జంగిడి నరేష్, గ్రామ కార్యదర్శి శంకర్, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు చల్లా రవీందర్ రెడ్డి, నాయకులు గంట రమణారెడ్డి, శనిగరపు వెంకన్న, పో రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, లెంకల రాజిరెడ్డి, లెంకల శ్రీనివాస్ రెడ్డి, అనుము రవి, బొట్ల రమేష్, పసుల రాజేందర్, కాజీపేట కుమార్, కాజీపేట మైపాల్, కనకం నిరంజన్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు కావటి యాదగిరి, మాజీ సర్పంచ్ జంగిటి సుధాకర్, జెల్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
శనివారం అక్టోబరు 04 2025

# విజయదశమి అందరికి విజయాలు చేకూర్చాలి

**– రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝూ**
**– కమీషనరేట్ లో ఆయుధ, వాహన పూజలు**





**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని అక్టోబర్ 03:** విజయదశమి పండుగ రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిది పెద్దపల్లి మంచిర్యాల్ జోన్ల ప్రజలకు, అధికారులకు, సిబ్బందికి అన్ని రంగాలలో విజయం చేకూర్చాలని, రామగుండం పోలీస్ కమిషనరేట్ అన్ని రంగాలలో అగ్రభాగంలో ఉండాలని కోరుతూ రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఆకాంక్షించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమీషనర్ ఆయుధ పూజ, వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో ప్రతి ఆయుధానికి ఎంతో శక్తి కలిగి ఉంటుందని అలాంటి విజయాలను చేకూర్చే విజయదశమి పర్వదినోత్సవం అందరికి సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖలో ప్రతి స్థాయిలోని అధికారి ప్రజా రక్షణలో ముందుంటూ మన్ననలు అందుకుంటూ పోలీస్ శాఖ గౌరవం, రామగుండం పోలీస్ కమిషనరేట్ స్థాయి మరింత పెరిగేలా పని చేయాలన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను జరుపుకుంటారని అన్నారు. సమాజంలో చెడును పారద్రోలేందుకు పోలీసు విభాగం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం వాహనాల పూజ నిర్వహించి అందరికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పూజా కార్యక్రమాలలో ఈకార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్, రాజేంద్ర ప్రసాద్,ఆర్ఐ దామోదర్, శ్రీనివాస్, మల్లేశం, వామన మూర్తి, సంపత్, సిసి హరీష్, ఎస్ఐ, ఆర్ఎస్ఐ లు, డ్రైవర్లు, స్పెషల్ పార్టీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అహింసే ఆయుధం.... అందరికి ఆదర్శం మహాత్ముని జీవితం

**– రామగుండం పోలీస్ కమీషనర్అంబర్ కిషోర్ ఝూ**



**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని అక్టోబర్ 03:** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి జయంతి వేడుకలను గురువారం రామగుండం పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ పోలీస్ అధికారులు గాంధీ చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ చూపిన సత్యం, ధర్మం, సహనం, అహింసా మార్గాలు ప్రతిఒక్కరూ అనుసరించాలని, గాంధీ అహింస మార్గంతోనే దేశానికి స్వాతంత్ర్యం సాధించామని, ప్రతిఒక్కరూ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం సర్వోన్నతి చెందుతుందన్నారు. దేశ పౌరులు, గాంధేయ మార్గంలో నడుచుకోవాలని, గాంధీ చూపిన బాటలో విధులు నిర్వర్తించి ప్రజలకు పోలీసు సేవలను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్, రాజేంద్ర ప్రసాద్ ఆర్ఐ దామోదర్, శ్రీనివాస్, మల్లేశం, సిబ్బంది పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత: ధనపురి సాగర్



**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 3**
హామ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గాంధీజీ 156వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక కాపు వాడ మున్నూరు కాపు భవన ఆవరణలో "పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత, ప్లాస్టిక్ సంచలన నిషేధిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం" అనే నినాదంతో ముద్రించిన వాల్ పోస్టర్ నీ కాపు సంఘం అధ్యక్షుడు బొమ్మరాతి రామచంద్రం , మాజీ డిప్యూటీ మేయర్ రమేష్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగిందని సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలియజేశారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాగే ప్లాస్టిక్ సంచుల వాడకం పూర్తిగా నిషేధించాలని తద్వారా మనం పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు అందించిన వారమవుతామని అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు ధనపురి సాగర్ బొమ్మరాతి రామచంద్రం గుగ్గిల్లపు రమేష్, కళ్యాడాపు ఆగయ్య, ఆకుల యాదయ్య తిరుమని రాజేశం, కిషన్,ఆది మల్లేశం పటేల్, శ్రీనివాస్, దుగ్గు మహేందర్, మధు, శ్రీదర్, మారుతి, వెంకట్,నరేష్ మరియు కుల బాంధవులు పాల్గొన్నారు.

# అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో కొనసాగుతున్న అన్న ప్రసాద వితరణ.





**కరపత్రం ప్రతినిధి వీణవంక అక్టోబర్ 3**
కరీంనగర్ జిల్లా, వీణవంక మండలం, మల్లారెడ్డిపల్లి గ్రామంలో గల పెద్దమ్మ తల్లి దేవాలయంలో గత 33 శుక్రవారాలు జరుగుతున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమం.
ఈ కార్యక్రమాన్ని తేది:03-10-2025 (33) వ శుక్రవారం రోజున నిర్వహించిన వారు దండ అనిల్ రెడ్డి- సమతా రెడ్డిదంపతులు వారి కూతుర్లు దండ వైష్ణవిరెడ్డి ,అక్షయరెడ్డి.గ్రామం: హాసన్ పర్తి,
జిల్లా:హనుమకొండ,
నివాసం: జయశంకర్ భూపాలపల్లి
ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ & అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ ఇక్కడ స్వయంభు వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లి భక్తుల కోరిన కోరికలు తీర్చే ఇలవేల్పుగా కొలువబడుతుందని, ఈ ఆలయ ఆవరణలో ఎలాంటి పేపర్ ప్లేట్లు గాని, ప్లాస్టిక్ గ్లాసులు గాని, వాడకుండా మోదుగాకులలో భోజనాలు వడ్డిస్తు, పర్యావరణాన్ని రక్షిస్తున్నామని తెలియజేసినారు.
అనంతరం రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు గణేష్ కళాబృందం వారి చే భజన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, దుర్గామాత సేవాసమితి ఉపాధ్యక్షులు నల్లవెల్లి శంకర్,అమ్మ ఫౌండేషన్ సభ్యులు కర్రె వెంకట నర్సయ్య (డీలర్),గోనెల మొండయ్య,కొలిపాక ఎల్లయ్య,నిమ్మల రాయనర్సు,రాయణవేణి అనిల్ ,రాయణవేణి రాజు,గోనెల చంద్,గోనెల అజయ్,రాయణవేణి చిన్న అనిల్, గోనెల బిట్టు,గోనెల అరవింద్,గోనెల బన్నీ,గోనెల సన్నీ,పూదరి మణిదీప్,బాణాల శ్రావణ్, సాత్విక్, మరియు భగవత్ బంధువులు,భక్తులు పాల్గొన్నారు.

# లడ్డూల కొరతతో ఇబ్బంది పడ్డ భక్తులు

- ఒక్కో భక్తునికి 5 లడ్డులు మాత్రమే..
- రాజన్న ఆలయంలో రెండు రోజులుగా ఇదే తంతు
- లడ్డు తయారీ కేంద్రాన్ని మార్చడంతో భక్తులకు ఇబ్బందులు
- సరిపడా లడ్డూలు అందించాలని భక్తుల విన్నపం




**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద శైవ క్షేత్రం, దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రసాద కౌంటర్లలో శుక్రవారం లడ్డూల కొరత ఏర్పడింది. వివరాల్లోకి వెళితే రాజన్న ఆలయ అభివృద్ధిలో భాగంగా గుడి ఆవరణలో ఉన్న లడ్డు తయారీ కేంద్రాన్ని భీమేశ్వరాలయం ముందు గల వేద పాఠశాలలోకి మార్చడం జరిగింది కానీ అందులో పనులు పూర్తి కాకపోవడంతో తాత్కాలికంగా ఉచిత అన్నదాన సత్రంలో లడ్డు తయారీ ప్రక్రియను ఏర్పాటు చేశారు. కానీ భక్తులకు సరిపడా లడ్డు తయారు కావడం లేదని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అందులో భాగంగా శుక్రవారం అనూహ్యంగా భక్తుల రద్దీ పెరగడంతో ఒక్కో భక్తునికి ఐదు లడ్డులు మాత్రమే ఇవ్వడంతో ఒకంత అసహనానికి గురయ్యారు. ఇదేమని భక్తులు ప్రశ్నిస్తే లడ్డు సరిపడా జరగలేదని, ఉన్న లడ్డూలనే భక్తులకు ఇవ్వాలని అధికారులు తెలిపినట్లు భక్తులు మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై సంబంధిత ఏఈఓకు ఫోన్ చేయగా అందుబాటులోకి రాలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భక్తులకు సరిపడా లడ్డులు అందించాలని కోరుతున్నారు.

# ఎన్టిపిసిలో ఆకట్టుకున్న అకాడ ప్రదర్శన





**కరపత్రం ప్రతినిధి జ్యోతి నగర్(రామగుండం), అక్టోబర్ 3:**
ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో దసరా ఉత్సవాలను పురస్కరించుకొని కీర్తి శేషులు కంది రాజయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు కంది నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీహనుమాన్ అకాడ ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. ఈ మేరకు గురువారం సాయంత్రం ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్లో శ్రీహనుమాన్ అకాడ ప్రదర్శన ప్రారంభోత్సవ కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ముఖ్యఅతిథిగా పాల్గొని అకాడ ప్రదర్శనను ప్రారంభించి కత్తి సాము కర్ర సాము చేశారు. విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన కర్ర సాము, కత్తి సాము, డాల్, తల్వార్, బల్లెం, స్టార్ మంటలతో చేసిన విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ఆనాటి యుద్ధ కళలు అంతరించిపోకుండా జీవం పోస్తూ నేటి తరానికి విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా అకాడలో శిక్షణ ఇవ్వడం అభినందనీయమని అన్నారు. అకాడమీ ఏర్పాటుకు తనవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి స్వామి, దీటి బాలరాజు, ఆసిఫ్ పాషా, మడి పెల్లి మల్లేష్, కంది చంద్రయ్య, కంది వెంకటేశ్వర్లు, కంది ఆంజనేయులు, ముత్యాల సాయిరాం, కీర్తన్, శ్రీకాంత్, అశ్విన్, గిరి చరణ్, సిరివెన్నెల, స్ఫూర్తి, శివాని, క్షేత్ర, హరిణి, హాసిని, అకిరా నందన్, మహత్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి మండల రాజకీయ ముఖచిత్రం

**– ఎస్సీల రిజర్వేషన్ల పర్వంతో మారిన వైనం**
**– బడ రాజకీయ నాయకుల కు చెంపపెట్టుగా స్థానిక సంస్థ ఎన్నికలు**
**– రాజకీయ చరిత్రలోనే ప్రథమంగా వెల్దుర్తి జడ్పిటిసి ఎంపిటిసి సర్పంచ్ ఎస్సీల రిజర్వేషన్**
**– జెడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ పదవులు ఆశించిన**
**– బడ రాజకీయ నాయకుల ఆశ నిరాశలే మిగిలే**





**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి అక్టోబర్3**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని జరగనున్న స్థానిక సంస్థ జెడ్పిటిసి ఎంపిటిసి సర్పంచ్ రిజర్వేషన్లు ఎస్సీ లకు రావడంతో పలు రాజకీయ నాయకుల నాయకుల చరిత్ర రూపు రేకలని మార్చే విధంగానే రిజర్వేషన్ల పర్వం గా మారిందని పలు పార్టీల నాయకుల ఆశలు నిరాశలు గాని ఉన్నాయని రాజకీయ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా మండల కేంద్రంలోని జెడ్పిటిసి ఎంపీపీ సర్పంచ్ పదవులు ఎస్సీల రిజర్వేషన్లు కావడంతో పలు పార్టీ నాయకులు ఆశలను నిరాశలు గాని మిగిలాయని పలువురు తెలియజేస్తున్నారు వెల్దుర్తి మండల కేంద్రంలో అతి పెద్ద గ్రామ పంచాయతీగా ఉన్నటువంటి గ్రామాల ఎలకపల్లి చేరిలా ఆరెగూడెం చర్లపల్లి గతంలో వెల్దుర్తి గ్రామపంచాయతీలను ఉండేవని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత చర్లపల్లి ఆర్యగూడెం గ్రామాలను గత టిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామపంచాయతీలుగా గుర్తించి ప్రత్యేక గ్రామపంచాయతీలుగా గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రకటించిందని ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన సాగిస్తున్న సందర్భంలో ఎలుకపల్లి చేరిలా గ్రామాలను ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయడం జరిగిందని ప్రస్తుతం రానున్న స్థానిక సంస్థ సర్పంచ్ ఎన్నికలలో వెల్దుర్తి గ్రామ పంచాయతీ నుండి వేరుగా చేసి ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా నిర్వహించడం జరిగిందని ఆ రెండు గ్రామాలు కూడా అనుకునే విధంగా రిజర్వేషన్లు రాకపోవడంతో గ్రామ రాజకీయ నాయకులు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు ప్రస్తుతం వెల్దుర్తి మండల కేంద్రంలోని జెడ్పిటిసి ఎంపీపీ సర్పంచ్ పదవులు ఎస్సీలకు రిజర్వేషన్ ప్రకటించడంతో బడా చోటా ప్రజా నాయకులు అసంతృత్తులు ఉన్నారని చెప్పుకోవచ్చు ఎట్టకేలకు కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల నుండి పరిపాలన సాగిస్తున్నటువంటి ప్రభుత్వం స్థానిక సంస్థ ఎన్నికలను నిర్వహించడం రిజర్వేషన్ల పర్వంతో ప్రజా నాయకులు ఎంతో అసంతృప్తిలోనే ఉన్నారని చెంపపెట్టుగా చెప్పుకోవచ్చని పలువురు ఊహాగాను వ్యక్తం చేస్తున్నారు రానున్న రోజుల్లో రాజకీయం ఏమవుతుందో ఎవరికి తెలియకుండా రాజకీయం అంటే తెలియని వ్యక్తులు కూడా రాజకీయంలో పాల్గొని రాజకీయం అంటేనే రూపు రేఖలు లేకుండా అవుతుందేమోనని పలువురు సీనియర్ రాజకీయ నాయకులు తెలియజేస్తున్నారు

# మృతుని కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేసిన యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి గంగారం మహేష్



**కరపత్రం ప్రతినిధి ఇల్లందకుంట అక్టోబర్ 3**
ఇల్లందకుంట మండల మండల కేంద్రం ఎస్టి కాలనీకి చెందిన లోకిని ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మృతుని కుటుంబాన్ని యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి గంగారపు మహేష్ శుక్రవారం రోజున పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని 50 కిలోల బియ్యాన్ని అందజేసి తన ఉదారతను చాటుకున్నారు ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి గంగారం మహేష్ మాట్లాడుతూ ఇల్లంతకుంట గ్రామ ప్రజలకు ఏ ఆపద వచ్చిన ముందుండి తన సహాయ సహకారాలను అందజేస్తానని తెలిపారు